02ATP27_02ATP27.qxd 23-12-2022 PM 10:14 Page 1



## తూతూ మంత్రంగా శాతవాహన ఇస్పాత్ ఫ్యాక్టరీ తనిఖీలు


తనిఖీ చేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండల పరిధి లోని శాతవాహన ఇస్పాత్‌ఫ్యాక్టరీని గత ఆరు సంవత్సరాల క్రితం అనివార్య కారణాల వల్ల ఆగిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రస్తుతం ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధమవుతున్న తరుణంలో మలేరియా డిఎంఓ జిల్లా అధికారి ఓబులు, వారి సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు ఇచ్చే నివేదికను బట్టి అనుమతులు మంజూరు అవుతాయని చట్టాలు తెలుపుతున్నాయి. ఇండస్ట్రీయిల్ నుంచి వెలువడే వ్యర్థాలు, వాటి వల్ల మానవ మనుగడకు, లోపాలు గుర్తించి దోమల నివారణ, తాగునీటి పరిశుభ్రత, కార్మికుల ఆరోగ్య పరిరక్షణ విషయమై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించామన్నారు. ఇస్పాత్‌లో వెలువడే వ్యర్థాలు విష వాయువుల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశామన్నారు. స్థానికులు మాట్లాడుతూ.. జిల్లా అధికారులు శాతవాహన ఇస్పాత్ ఫ్యాక్టరీని తూతూ మంత్రంగా తనిఖీ చేయడం ఎంత వరకు సమంజసమని ఫ్యాక్టరీలో జరుగుతున్న నిజానిజాలు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాతావరణ పొల్యూషన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటారా.. యాజమానులు, అధికారులు కుమ్మక్కు అవుతారా అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఎంఓ సత్యనారాయణ, రాయదుర్గం సబినెట్ తిరుపాల్‌నాయక్, బొమ్మనహాల్ పిహెచ్‌సి డాక్టర్ శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ యుగంధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ వివక్షతపై ర్యాలీ

**లేపాక్షి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : మండల కేంద్రమైన లేపాక్షిలో నందీశ్వర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లింగ వివక్షతపై శుక్రవార ం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రామిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు మానాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు వివాహం చేయాలన్నారు. గృహ హింసపై మహిళలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో పలువురు మహిళలు తమ కడుపులో పెరుగుతున్న బిడ్డ అమ్మాయి అని తెలిసిన వెంటనే అబార్షన్ చేయించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగవివక్షతపై ఎన్ని చర్యలు చేపట్టినా విజయవంతం కావడంలేదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, మహిళా సంఘాలు, డ్వాక్రా సంఘాల సభ్యులు లింగ వివక్షతపై మహిళలకు ఎంత చైతన్యం కలిగించినా మానలేకున్నారన్నారు. స్త్రీ ప్రజ అభివృద్ధి చెందకపోతే మహిళలపై అనేక విధాల వేధింపులు పెరిగే అవకాశం వుందన్నారు. ఈ సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. ఇప్పటికైనా లింగ వివక్షత మాని స్త్రీలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయం ముందు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం లింగ వివక్షత మానాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం జయచంద్ర, మహిళా సంఘాల సభ్యులు గాయత్రమ్మ, అలివేలమ్మ, పుష్ప, సాహిన, గంగరత్నమ్మ, సిసిలు రామాంజినేయులు, రాజప్ప, రత్నమ్మ, హరికృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండలం పరిధిలోని బొమ్మగానిపల్లి గ్రామంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు దేవరాజు, రూపలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉత్తమ సమాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కాషోర్ చౌదరి పాల్గొని ప్రసలగిస్తూఏసు ప్రభువు అందరి జీవితాలలో వెలుగులు నిపడానికి వచ్చాడని దేవుని కృపతో అందరూ సంతోషంతో వుండేలా సూస్తాడని అన్నారు. కార్యక్రమంలో కేక్‌కట్‌చేసి వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి. రోజ్లీ రాజేష్, విల్సన్. మైఖెల్, జాల్‌పాల్ తదితరుల పాల్గొన్నారు

## కైరేవులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**శెట్టూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : మండలం కైరేవు పంచాయితీలో జరగబోయేటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం గడపగడపకు ప్రజల ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షమ శాఖ మంత్రి కెవి ఉషాశ్రీ చరణ్ పాల్గొనబోతున్నారు. కావునమండలంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి, సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు, పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రామన్ని విజయవంతం చేయవలసిందిగా స్థానిక జడ్పిటిసి కె.మంజునాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.


జడ్పిటిసి కె.మంజునాథ్

## విద్యుత్ బకాయిలు వసూలు చేయండి

### - ఏడి శ్రీనివాసులు నాయుడు


సిబ్బందిని ఆదేశిస్తున్న విద్యుత్ ఏడి శ్రీనివాసులు నాయుడు

బొమ్మనహాళ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఏడి శ్రీనివాసులు నాయుడు విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ బకాయిలు సుమారు రూ.2 కోట్ల వరకు ఉన్నాయని, తప్పనిసరిగా వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ పంపు సెట్లు, చిన్న పరిశ్రమలు, గృహాలకు సంబంధించిన బకాయిలు వెంటనే వసూలు చేయాలని, వసూలైన బకాయిలు విద్యుత్ శాఖ ఖాతాలో జమా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఈ బాలచంద్రన్, లైన్ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ అనిఫ్, సచివాలయ ఎల్‌టిలె సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు క్రీడా పోటీలు ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ కాపు

గుమ్మఘట్ట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకల సందర్భంగా నేడు 24న ఉదయం 10 గంటలకు మండలపూలకుంట గ్రామ మైదానంలో రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ క్రీడా పోటీలు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చేతులు మీదుగాప్రారంభించనున్నట్లు గుమ్మఘట్ట మండల కన్వీనర్ బోయ మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ విభాగాల నాయకులు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదాం


కరపత్రాలు అందచేస్తున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఇదేం ఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంజీవరాయనపల్లి గ్రామంలో శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ రంగారెడి ఇంటింటికి వెళ్లి ఏపి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, మాజీ కన్వీనర్ నందిషప్ప, వైస్ కన్వీనర్ రామప్ప, మండల ఐటిడిపి కో ఆర్డినేటర్ నాగరాజు, మాజీ ఎంపిటిసి శివ, ఆంజనేయులు, నారాయణస్వామి, మాజీ ఉపసర్పంచు చంద్రారెడ్డి, రైతు సంఘం అధికార ప్రతినిధి ఆంజనేయులు, రైతు సంఘం ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్, తెలుగుయువత భాస్కర్, ఎన్‌బికె మూర్తి, ఎన్‌బికె రామాంజి, ఆదినారాయణ, వెంకటరామప్ప, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నియామకం..వివాదాస్పదం..రాజకీయం

### -తమ వర్గానికంటే తమ వర్గానికి కావాలని అధికారపార్టీలో ఆధిపత్యపోరు-ఒకరిపై ఒకరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : నూతనంగా ఆశా కార్యకర్తల నియామకం అంశం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతూ రాజకీయ ప్రేరేపితమవుతోంది. మొరసలపల్లి పంచాయతీలో ఖాళీగా వున్న ఓ ఆశ వర్కర్ పోస్టుకు తమ వర్గానికి కావాలంటే తమ వర్గానికి కావాలని బాహాబాహీగా అధికార వైసిపి పార్టీలోని రెండు వర్గాల వారు వేర్వేరుగా మండల వైద్యాధికారిపై ఒత్తిడి తేవడంతో నియామకం రద్దు చేశామని ప్రకటనలు ఇవ్వడం నిత్యకృత్యమైంది. ఈ నేపథ్యంలో కులసంఘాలు సైతం ఈ వర్గపోరులోకి ఎంట్రీ ఇచ్చాయి. తమ రెడ్డిసామాజిక వర్గానికి చెందిన మహిళ ఆశావర్కర్‌గా నియామకం పొందిన తరువాత వైసిపి నాయకుడు నువ్వు తొలగిపోవాలని దురుసుగా ప్రవర్తించాడని ఈ విషయంపై ఆ మహిళ ఆ వైసిపి నాయకుడితోపాటు సహకరించిన ముగ్గురిపై ఫిర్యాదుచేసినా పోలీసులు కేసునమోదు చేయలేదని ఆరోపిస్తూ శుక్రవారం రెడ్డి సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. హిందూపురం - కొడికొండ చెక్‌పోస్టు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ శ్రీనివాసులు సర్దిచెప్పి మహిళకు న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇంతలోనే మరో వర్గానికి చెందిన మొరసలపల్లి పంచాయతీకి చెందిన ఓ వ్యక్తి కులం పేరుతో రెచ్చకొడుతూ మీరు బిసిలు అని మేం చెప్పిన మాట వినాలని వేధిస్తున్నారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మొత్తానికి ఓ ఆశా పోస్టు నియామకంలో రెండు వర్గాల మధ్య మొదలైన ఆధిపత్యపోరు మధ్యలో ఇటు వైద్యశాఖ అటు పోలీసుశాఖకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికైనా వైసిపి పార్టీ అధిష్టానం కలుగచేసుకుని సర్దిచెప్పి పారదర్శకంగా ప్రతిభ ఆధారంగా నియామకం చేపట్టి వర్గపోరుకు చెక్ పెట్టకపోతే పారదర్శకత అన్న ప్రధాన నినాదంతో ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి పార్టీ నాయకుల తీరు విచ్ఛిన్నం చేస్తుందని అది పార్టీ ప్రతిష్టతను దెబ్బతీస్తుందని నిలకడగా వున్న వైసిపి నేతలు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అల్లాబకాష్ మృతదేహానికి నివాళులు అర్పించిన సవితమ్మ


మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సవితమ్మ

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు తేదేపా మాజీ వైస్ ఎంపిపి అల్లాబకాష్ (సైకిల్‌షాప్ బక్సూబాయ్), అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ శుక్రవారం గోరంట్ల పట్టణంలో అల్లాబకాష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అల్లాబకాష్ మృతదేహానికి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప సోదరుడు మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి సోమందేపల్లి వెంకటరమణ, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, అన్సార్‌బాష, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, టవాల్ నరసింహులు, మాజీ డీలర్, రామ్మోహన్, నిమ్మల శ్రీధర్, హేమసుందర్‌రెడ్డి, శ్రీనివాసులు, బూదిలి లక్ష్మీపతి, శ్రీకాంత్, సురేష్, రంగయ్య, సాయి, ఇతర నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## మా భూములకు అధికంగా నష్టపరిహారం అందించాలి

### -తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులు ధర్నా


కార్యాలయం ఎదుట బైటాయించిన రైతులు


ఆర్డీఒకు వినతిపత్రం అందచేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ బాధిత మహిళలు

**గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం నిమిత్తం మా భూములు మొత్తం తీసుకుంటుండడంతో పాటు తక్కువ నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిసిందని సాగు భూమికి ప్రభుత్వం ద్వారా అధిక మొత్తంలో నష్టపరిహారం అందించాలని గోరంట్ల మండలంలోని పులేరు, కొత్తబయన్నపల్లి, కొండాపురం, వానవోలు గ్రామాల రైతులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు ప్రస్తుతం పాలసముద్రంలో పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతుండడంతో భూముల ధరలు విపరీతంగా పెరిపోయాయని తాము నమ్ముకున్న భూములు కూడా గ్రీన్‌ఫీల్డ్ హైవేకు పోతే తాము తీవ్రంగా నష్టపోతామని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతామని డిమాండ్ చేస్తూ పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పనులకు తీసుకుంటున్న భూములకు నష్టపరిహారం అందించడంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా మీకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. భూముల వివరాలపై తహశీల్దార్ రంగనాయకులుతో అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

### -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి నగర పంచాయతీలోని ఎనుములపల్లిలో ఇదేమి ఖర్మ రాష్టానికి కార్యక్రమంలో పల్లె పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడున్నారేళ్ళ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, ఒక్క పరిశ్రమ గాని నెలకొల్పలేదన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలంటే అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. పెట్రోల్, డీజల్, గ్యాస్ నిత్యవసర సవస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. సంక్షేమ పథకాలలో కోతపెడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలు ఇదేమి ఖర్మ అని తలలు పట్టుకుంటున్నారన్నారు. అతలాకుతలమౌతున్న రాష్ట్రంలో గాడిలో పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, నాయకులు సామకోటి ఆదినారాయణ, చిమిరాల సుధాకర్, దయ్యాల ఉమాపతి, జయప్రకాష్, కేశవ నాయుడు, గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## వస్తువుల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి

### -రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు జి.సురేష్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:


జాతీయ వినియోగదారుల దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వస్తువుల కొనుగోలు విసయంలో వినియోగదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ, ప్రతి వస్తువు కొనుగోలు రసీదును తప్పక పొందాలన్నారు. మోసం జరిగినప్పుడు న్యాయం పొందడానికి ఈ రసీదు తప్పక ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారులుచట్టం 2019గురించి ఆయన అవగాహన కల్పించారు. వస్తువుల నాణ్యత విషయంలో వినియోగదారుల చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యుగేశ్వరీ దేవి, తూనికలు కొలతల విభాగం ఇన్‌స్పెక్టర్ గౌస్, సి.ఎస్.డి.టి చెన్నకేశవ నాయుడు, స్టోర్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న రొద్దంలో వాహనాలు వేలం

**రొద్దం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : సత్యసాయి జిల్లా రొద్దం పోలీసు స్టేషన్ నందు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 69 ద్విచక్ర వాహనాల్లో 59 దిచక్రవాహనాలు, రెండు ఆటోలు, నాలుగు కార్లు నేడు శనివారం బహిరంగ వేలం వేయనున్నట్లు పెనుకొండ సెబ్ అధికారులు తెలిపారు. వాహనాల వేలంపాటలో పాల్గొనే వారు తగిన ధరావత్తు (ఇయండి) చెల్లించి రశీదు తీసుకుని వేలం పాటలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఉదయం 9 గంటలలోపు రొద్దం పోలీసు స్టేషన్‌కు రావాలని సెబ్ అధికారులు తెలిపారు. వివరాలకు రొద్దం పోలీసు స్టేషన్ ఎస్ఐ. నాగస్వామి సెల్ నెంబర్ : 9440901902 సంప్రదించాలన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు రంగం సిద్ధం

**బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి బాలల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న స్పాన్సర్ సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ పోటీలకు సంబంధించి క్రీడాకారులకు ఏమి అసౌకర్యం కలగకుండా ప్రాపంగణాన్ని మెరుగులు దిద్దారు. శని, ఆదివారాలలో జరుగు జిల్లా స్థాయి పోటీలను కబడ్డీ క్రాడాకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిలు శివ, వినయ్, తదితరుల పర్యవేక్షణలో జరుగనున్నట్లు తెలియజేశారు.

## పల్లెపై ఆరోపణలు మానుకో

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : సీనియర్‌టిడిపి నాయకుడని చెప్పుకుంటూ పెదరాసు సుబ్రమణ్యం పల్లె రఘునాథ్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు మానుకోవాలని తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పార్టీ అధిష్టానం పల్లెను నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నియమించిన సంగతి మీకు తెలియదా? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏమి కష్టం వచ్చినా పల్లె ఆదుకుంటున్నారని, పార్టీ మారుతాడని, సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారని, పల్లెపై నిందలు వేయడం సరికాదన్నారు. సాధారణ ఎన్నికల్లో వైసిపి నాయకులతో డబ్బులు తీసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. పల్లెతో నీ విద్యాసంస్థలకు అనుమతులు పొందావని, నీ స్థాయి ఏమిటో గుర్తు ఎరగాలని ఇలాంటి ఆరోపణలు చేసి చులకన కావద్దని హెచ్చరించారు.


ఆంబులెన్స్ రమేష్

## తహశీల్దారు కార్యాలయం ముట్టడి

### - విఆర్‌ఓను తొలగించాలని రైతుల ఆందోళన


తహశీల్దారు కార్యాలయం ముందు బైఠాయించిన రైతులు

గుడిబండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో దాదాపు 25 మంది రైతులకు సంబం ధించిన భూములను తారుమారు చేసిన ఒక వ్యక్తి కుటుంబ సభ్యులకు 1బి చేశారటూ సింగేపల్లి గ్రామ రైతులు తహశీల్దారు కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తరతరాలుగా అనుభవిస్తూ వస్తున్న భూమిని వేరొకరికి 1బి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. విఆర్ఓ తప్పిదం వల్ల పేదరైతులు చాలా ఇబ్బందులు పడుతున్నామని, అవినీతికి పాల్పడిన విఆర్‌ఓను వెంటనే తొలగించాలని అలాగే తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులంతా కలసి కార్యాలయం ఎదుట నిరసన తిగుతామని హెచ్చరించారు. అనంతరం కరుణాకర్‌గౌడ్‌మాట్లాడుతూ.. రైతులకు సాధ్యమైనంత త్వరగా న్యాయంచేయాలని రైతుల తరుపున పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతపురం తహశీల్దారు నాగభూషణం మాట్లాడుతూ.. రైతులకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపిస్తామని విఆర్ఓ అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు న్యాయం చేయండి

### -ఎకరాకు రూ.50 లక్షల నుండి 60 లక్షల వరకు నష్టపరిహారం అందించాలి


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా సాగుభూములు కోల్పోతున్న రైతులకు అధికారులు ప్రభుత్వం న్యాయం చేయాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖను రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బూదిలి సచివాయంలో శుక్రవారం తహశీల్దార్ రంగనాయకులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రోడ్డు నిర్మాణపనులపై రైతులతో ప్రజాప్రతినిధులతో అధికారులుచర్చించారు. ఈ సందర్భంగా మా ప్రాంతంలో భూములు అధిక ధరలకు అమ్ముడుపోతున్నాయని రోడ్డు నిర్మాణం పనులకు తీసుకుంటున్న భూములకు ఎకరాకు 50 లక్షల నుండి 60 లక్షల రూపాయల వరకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరారు. 2013 భూ చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్‌యార్డుచైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచు ఆంజనేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, పిటిసి మంజునాథ్, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో హ్యాండ్‌వాష్ స్టేషన్ ఏర్పాటు


హ్యాండ్ వాష్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నందు హ్యాండ్ వాష్ స్టేషన్‌ను కమీషనర్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగుఓబుళపతిలు ప్రారంభించారు. శుక్రవారం దీనిని వారు ప్రారంభిస్తూ పట్టణ వాసులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారు తమ చేతులను హ్యాండ్ వాష్ స్టేషన్‌లో శుభ్రంగా కడుక్కోవచ్చన్నారు. మళ్ళీ కరోనా వచ్చే సూచనలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. యూనిసెఫ్ మెప్మా వారి సహకారంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి నారాయణ రెడ్డి, తిప్పన్న, వైసిపి కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, భాస్కర్ రెడ్డి, మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవానలి పుట్టపర్తి పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 25న అలాగే జనవరి 1న జరుపుకునే వేడుకలలో ఇష్టారాజ్యంగాయువత బైకులలో హోరున శబ్దం చేస్తూ హంగామా చేయరాదన్నారు. పుట్టపర్తి పవిత్రతను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి హంగామా చేయరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హోటళ్ళు, ఇతర ప్రాంతాలలో హోరెత్తించే మ్యూజిక్, డిజెలు పెట్టరాదన్నారు. ఎలాంటి హంగామాలు చేయకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని, చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రామారావు

గుడిబండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గుడిబండ రొళ్ల మండలాలకు సంబంధించిన వైద్య ఆరోగ్య సిబ్బందికి గుడిబండ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ వి సౌందర్య ఆధ్వర్యంలో జాతీయ కీలక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమానికి సంబంధించిరివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మడకశర డివిజన్ మలేరియా సబ్ ఆఫీసర్ బత్తుల కోదండరామిరెడ్డి, గుడిబండ ఎంపిడిఓ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోమల రకాలు వ్యాప్తి చెందే వ్యాధుల గురించి సమావేంలో సభ్యులకు వివరించారు. అలాగే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.

## మహిళల సంరక్షణకొరకు కలసికట్టుగా పోరాడండి


సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ

గుడిబండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఆదర్శ మండలం సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో లింగ వివక్షత వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిడిఓ రామారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌కమలమ్మ, ఏపిఎం తిప్పన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింసపై మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలను అరికట్టాలని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. అలాగే బాల్య వివాహాలు జరపడం వల్ల మహిళలకు జరిగే నష్టాల గురించి వివరించారు. తదనంతరం పిల్లల సంరక్షణ లింగ వివక్షత, మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని మహిళా గ్రామ సంఘం లీడర్లకు సంఘం సభ్యులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సభ్యులకుర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిప్పన్న, ఎంపిడిఓ రామారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, వైద్య సిబ్బంది, డిఎఫ్ఓ సిసి దేవరాజు, ఎస్‌డి సిసి హనుమంతరాయప్ప, సిసిలు చౌడమ్మ, శాంతమ్మ, మల్లికార్జున, ఆదిల్ బాషా, మండల సమైక్య సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నెరవేర్చిన ఎమ్మెల్యే

బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన బుక్కపట్నంలో ఎన్నికల ప్రచారినికి వచ్చిన సందర్భంగా ఇచ్చిన మాటను పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నిలబెట్టుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుక్కపట్నం మండలంలోని మైనారిటీ సోదరుకలు సంబంధించి మసీదుకి బోర్ మంజూరు చేసి ముతవల్లుల ప్రార్థనల అనంతరం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, మైనారిటీ సోదరులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా మొక్కలను నాటాలి - జిల్లాకలెక్టర్ పి.బసంత్‌కుమార్

పెనుకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి.బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెనుకొండ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కల్పతరువు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్‌తోపాటు ఎసే ్కయూ విసి రామకృష్ణారెడ్డి, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థు లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మొక్కలను పెంచడం తోనే మా నవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. కళాశాల ఆవరణంలో మొక్క లను పెంచడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు ప్రశాంతత లభి స్తుందన్నారు. ఆర్‌డిటి సౌజన్యంతో కల్పతరువు కార్యక్రమం ద్వారా 751 వివిధ రకాల మొక్కలను నాటడం ఎంతో అభినందనీయమని అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. బ్రహ్మకుమారి ఈశ్వరీయ సంస్థ సహకా రాలతో చేపడుతున్న ఈ కార్యక్రమానికి చేయూత నివ్వాలన్నారు. ప్రతి వ్యక్తి సగటున 8 మొక్కలునాటినట్లైతే పర్యవరణం పచ్చదనంతో హరితవనం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. జన్మదినో త్స వం, వివాహ వార్షిక దినోత్స వం గుర్తుగా అవసరమైన ప్రాంతాలలో మొక్కలను నాటాలన్నారు. మొక్కలను నాటడం తోపాటు వాటిని కాపా డడమే ప్రధాన ధ్యేయంగా నిశ్చయి ంచుకోవా లన్నారు. పర్యావరణం లక్ష్యం, ప్రాధాన్యతను తెలుసుకుని శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదినం వేడుకల నిర్వహణ నాటికి శ్రీ సత్యసాయి బాబా పుట్టపర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని లక్ష్య ంగా ఉందని, అలా గే బ్రహ్మకు మారి ఈశ్వరీయ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష మొక్కలను నాటే విధ ంగా నిర్దేశం చేసుకున్నందున ఈ కార్యక్ర మంలో ప్రజలు స్వచ్ఛంద సం స్థలు భాగస్వాములై కార్యక్రమాలను జయ ప్రదం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా 33 శాతం పచ్చదనం ఉం దని జిల్లాలో కేవలం 9 ఉన్నందున లక్ష్యానికి చేరుకునే విధంగా మొక్కల ను విరివిగా నాటాలన్నారు. ఎస్కేయూ విసి, సబ్ కలెక్టర్ కార్తిక్ వేరువేరుగా మా ట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. ప్రకృతి ఎక్కడ ఉంటుందో ప్రశాంతత అక్కడ ఉంటుందన్నారు. ప్రస్తుత కళాశాల ఆవరణంలో ఇంత పెద్ద ఎత్తున మొక్కలు నాటడం శుభ పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నా టి వాటిని సంరక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. మొక్కల పెం పకం వల్ల అనేక ప్రయోజనాలు ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా కాలుష్యాన్ని నియంత్రించ వచ్చన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావర ణాన్ని అందించే విధంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీలం రమేష్‌రెడ్డి, జెడి అగ్రికల్చర్ సుబ్బారావు, ఆర్డిటి టెక్నికల్ డైరెక్టర్ బీరలింగప్ప, బ్రహ్మ కుమారి ఈశ్వరీయ ప్రతినిధులు దిలీప్, ఓం నారాయణ, సిస్టర్ హేమలత, మున్సి పల్ కమిషనర్ వంశీ కృష్ణ, పెనుకొండ ఎఫ్ఎస్ఓ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్లు ఓబులేసు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్

## వాలంటీర్, గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు
### - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వాలంటీర్, గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని, రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. మండలంలోని గౌనివారిపల్లి, కొండాపురం పంచాయతీల్లోని ముద్దలకుంటపల్లి, గాజులవాండ్లపల్లి, కమ్మలవాండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళుతూ మూడేళ్లలో వాలంటీర్, గ్రామ సచివాలయాల ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. గ్రామ గ్రామాన ఎమ్మెల్యేను పూలమాలలతో హారతులు పడుతూ స్వాగతం పలికారు. కమ్మలవాండ్లపల్లిలో విద్యుత్ సమస్యతో పాటు భూ సమస్యతో ఇబ ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడుతూ వాటిని పరిష్కరించాలన్నారు. కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎమ్మెల్యే శంకర్ నారాయణ బాలకృష్ణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా వుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, ఎంపిపి ప్రమీలమూరి ్త, జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మం డల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ జబ్బార్, అగ్రి అడ్వైజరీ కమి టీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ఆర్.వెంకటరెడ్డి, సర్పంచు సరోజా నాగేనాయక్, నరి ్సరెడ్డి, అశ్వర్థరెడ్డి, రంగారెడ్డి, వాసుదేవనాయక్, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, పెయ్యాల వెంకటశివారెడ్డి, బుల్లెట్ బాబు, శ్రీరాములు, గంగాధర్, ఆంజ నేయులు, శ్రీనివాసులు, అతావుల్లా, ఫారుక్, చిట్టా తులసికుమార్, నరసిం హారెడ్డి (సమర), రాజేంద్రప్రసాద్, శివశంక ర్‌రెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వృద్ధునితో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

## అన్ని వర్గాల సంక్షేమమే జగన్ ధ్యేయం - ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మధూడి గ్రామ ంలో పాల్గొన్నారు. ముందుగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు, పాఠశాలకు వెళ్లి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ ట్యాబ్‌లను పంపిణీ చేయించారని బై జ్యూస్ ద్వారా పాటాలు విని మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవచ్చని అన్నారు. అనంతరం తెలుగు దేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ పార్టీ, బిజెపి అని తేడా లేకుండా ప్రతి ఇంటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను గురించి వివరిస్తూ ముందుకు సాగారు. అదే విధంగా ప్రజలు తమకందిన సంక్షేమం గురించి ఎమ్మెల్యేకు తెలిపారు. ఇంకా అందాల్సి న వారికి ఇళ్లు, ఇళ్ల పట్టాలు, ఇసుక, పెన్షన్లు, 1బిలు, పాస్ పుస్తకాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యునిటీ భవనాలు ఇలాంటి వాటిని గురించి ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. అధికారులతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిష్కరించాలి, ఆసరా, చేయూత, అమ్మఒడి, చేదోడు, ఇన్సు రెన్స్, ఇన్‌పుట్ సబ్సి డి, ఇలాంటి పథకాలను గురించి ప్రజలకు గడపగడపకు వివరిస్తూ ఎమ్మెల్యే ముందుకు వెళ్లారు. రాబోవు ఎన్నికల్లో కూడా మరో సారి ఆశీర్వదించి ఎమె ్మల్యేగా జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను అడుగుతూ గడపగడపకు నడక సాగిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివకుమార్, కన్వీనర్ మహేంద్ర, మాజీ జడ్పిటిసి శివన్న, మాజీ కన్వీనర్ శ్రీనివాస్, ఎంపిటిసి సురేష్, తిమ్మరాయప్ప, నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సర్పంచు నటరాజ్, వెం కటస్వామి, పాపన్న, రమేష్, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ బిదురమ్మ, చంద్రప్ప, నాయకులు జయ రామప్ప, లక్ష్మీపతి, మండల ఉపాధ్యక్షులు హేమ ంత్, విమల ఆరాధ్య, ప్రవీణ్, శివకుమార్, అధికారులు తహాశీల్దారు జీలాని, ఎంపిడిఓ శ్రీనివా సరావు, ఎస్ఐ లావణ్య, ఎంఇఓ గోపాల్, ఏపిఓ శివన్న తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

## నాన్ స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జీ తెలుగు ఫంటాస్టిక్ అవార్డ్స్ 2022కు వీడ్కోలు

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక రేటింగ్ పొందిన జీఈసీ ఛానెల్ జీ తెలుగు. ప్రతి ఏడాదిలాగనే ఈ 2022లో కూడా అద్భుతమైన కార్యక్ర మాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది గుడ్బై పలుకుతున్న వేళ , మరింత వినోదాన్ని అందించాలనే ఉద్దేశ యతో జీ తెలుగు ఫంటాస్టిక్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించింది. డిసెంబర్ 25, ఆదివారం, సాయంత్రం 6 గంటలకు మొట్టమొదటిసారిగా ఫంటాస్టిక్ అవార్డులను అందించడం ద్వారా ఈ క్రిస్మస్ రోజున ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది జి తెలుగు. ఆద్యంతం హాస్యభరితంగా, వినోదాత్మకంగా నిర్వహించిన ఈ ఫంటాస్టిక్ అవార్డు కార్యక్రమంలో టివి సెలబ్రిటీలు కొన్ని ఫన్నీ అవార్డులను పొందేందుకు పోరాడారు. ఈ షో మీరు మీ కుటుంబ సభ్యు లతో కలిసి చూసేటప్పుడు పొట్ట చెక్కలయ్యేలా నవ్వడం గ్యారంటీ అని చెపవచు . ఇక ఫంటాస్టిక్ అవార్డుల విషయంలో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కార్యక్రామన్ని ఎనర్జిటిక్ యాంకర్లు అయిన టువంటి రవి, సిరి కామెడి సెన్స్ గురించి అందరికి తెలిసిందే. ప్రేక్షకులను తమ జోకులతో అద్భుతంగా అలరిం చారు. అంతేకాదు మెగాస్టార్ అప్‌కమింగ్ మూవిలో బాస్ పార్టీ పాటతో, వారిద్దరూ అద్భు తంగా డ్యాన్స్ కూడా చేశారు. ఆనందమైన రాత్రి మంచి బ్యాంగ్‌తో ముగిసింది. ఈ ఏడాదిలోనే మోస్ట్ ఎంటర్‌టైనింగ్ నైట్ కోసం సిద్ధంకండి, డిసెంబర్ 25 సాయంత్రం 6 గంటల నుంచి ఫంటాస్టిక్ అవార్డ్ ్స మీ జీ తెలుగులో..




## రైతులను నట్టేట ముంచిన వైసిపి ప్రభుత్వం - గిట్టుబాటు ధర లేక రైతులు విలవిల

ముదిగుబ్బ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను నట్టేట ముంచిందని జనసేన పార్టీ ధర్మవరం ఇన్‌చార్జ్ చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్స వం సందర్భంగా శుక్రవారం మండలం లోని తిరగారిపల్లి, శీలవారిపల్లి, దేవరగుడిపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లోని రైతులతో మమేకమై రైతుల పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లోని కొంత మంది రైతులకు శాలువాకప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ప్రభుత్వంలో మరోపది సంవత్స రాల పాటు రైతుసంక్షేమం వెనుకబడిందన్నారు. రైతులకు సబ్సి డీ పరికరాలు 3 సంవత్స రాలుగా ఏవి అందలేదని రైతులు అప్పులు చేసి పరికరాలు కొను గోలు చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతలు బాధలు జగన్‌రెడ్డి వినే ఓపిక కూడా లేదని తాడేపల్లిలో కూర్చుని తన సలహా దారులతో రైతులకు అంతా మంచే జరుగుతోందన్న భ్రమలో పడి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తు న్నారన్నారు. ప్రస్తుతం వేరుశనగ, టమోటా ధరలు పూర్తిగా పడిపోవడం వాటికి సరైన ధరలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిలో టమోటా ధర 3 రూపా యలకు చేరినా అధికారులు గాని, ప్రభుత్వం గానీ వీటిపై స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా మహిళా కూలీలను పలుకరిస్తే వారి బాధ వర్ణణాతీతమని భూముల వుండి కూడా ప్రతి ఏటా అప్పులుచేసి సాగుచేస్తున్నా ప్రతి ఏటా అప్పులే మిగులుతున్నాయే తప్పా అసలు కూడా రావడంలేదన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు రైతు ఇంటికి వెళితే పది మందికి అన్నం పెట్టేవారు ప్రస్తుతం రైతులే కూలీలుగా మారారన్నారు.



రైతులను సన్మానిస్తున్న చిలకం

## శింగనమల కేజీబీవీలో ఫుడ్ పాయిజన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

**( మొదటి పేజీ తరువాయి )**శింగనమల కేజీబీవీలో శుక్రవారం సాయంత్రం ఫుడ్ పాయిజన్ వలన విద్యార్థులకు అస్వస్థతకు గురైయ్యారు. వివరాల్లోకి వెళ్ళితే....శుక్రవారం సాయంత్రం మజ్జిగలో బల్లి పడటంతో వాటినే సిబ్బంది విద్యార్థులకు అంద జేయడంతో ఫుడ్ పాయిజన్ అయింది. దీంతో కడుపునొప్పి, వాంతులుతో దాదాపు పది మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. వెంటనే సిబ్బంది గమనించి స్థానిక పీహెచ్‌సికి తరలించడంతో అక్కడ చికిత్స పొందు తున్నారు. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 'సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఆర్జేడీ-డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి, ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్ తమ సిబ్బందిని వెంటనే అలెర్ట్ చేసి కేజీబీవీకి పంపించి విద్యా ర్థులను పర్యవే క్షిస్తున్నారు. ఈ విషయాన్ని డీఈవో, ఏపీసీ జిల్లా కలెక్టర్, జెసి, ఎస్పీడీ, ఎస్ఏ పీడీలకు సమాచారం అందించారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పలు వురు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కేజీబీవీ వద్ద చేరుకుని ఆందోళనకు దిగినట్లు సమాచారం. పోలీ సులు కూడా అక్కడికి చేరుకుని ఎలాంటి గొడవలు జరగకుండా బందో బస్తు నిర్వహించినట్లు సమాచారం. అయితే ఇదే కేజీబీవీ లో ఈనెల 2వ తేదీ కూడా ఫుడ్ పాయిజన్ జరిగింది. అప్పుడు అధికారులు విచారణ చేసి ఘటనలకు బాధ్యులైన ఎస్ఓతో పాటు ఏఎన్ఎం, ఇద్దరు వంట మనుషులను టెర్మినెట్ చేశారు. ఆ ఘటన మరవక ముందే కేవలం 20 రోజుల్లోనే అదే కేజీబీవీలోనే రెండో సారి ఫుడ్ పాయిజన్ కావడం గమ నార్హం. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మధ్య గత కొంత కాలంగా కోల్డ్ వార్ కొనసాగుతోంది. అయితే అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై విచా రణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**జీసీడీవో పర్యవేక్షణ లోపమే కారణం :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 62 కేజీబీవీలను ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తూ నెలకు మూడు రోజులు కేజీబీవీలో రాత్రిపూట బస చేయాలని జీసీడీవో జాబ్‌చార్ట్‌లో వుంది. కానీ జీసీడీవో జాబ్‌చార్ట్ ప్రకారంగా విధులు నిర్వర్తించకపోవడం వలనే పలు కేజీబీవీలో పలు ఘటనలు జరిగాయి. ఆ జీసీడీవోపై చర్యలు తీసుకోవాలని ఈ నెల మొదట్లో పలు విద్యార్థి, ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి నివేదిక అందజేయాలని డీఈవోను ఆదేశించి రెండు వారాలకు పైగా అవుతోంది. కానీ ఇంత వరకు డీఈవో ఎలాంటి విచారణ చేయలేదు. కనీసం షోకాజ్ నోటీసు లేదా మెమో కూడా జారీ చేయకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. శింగనమల కేజీబీవీలో మొదటి సారి ఫుడ్ పాయిజన్ అయినప్పటికి నుంచి ఆ జీసీడీవో కనీసం ఒక్క సారి కూడా ఆ కేజీబీవీ తనిఖీకి వెళ్ళకపోవడం ఆమె ఎంత బాధ్యతరహితంగా విధులు నిర్వర్తిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి జీసీడీవోపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. అయితే అధికారులు ఏమాత్రం స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ందే.

## కళ్యాణమస్తు, షాదీతోఫాలపై అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పేదల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కళ్యాణమస్తు, ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన నూతన దంపతులు కచ్చితంగా వివాహ ధృవపత్రం పొంది నిర్ణీత సమ యంలోగాకళ్యాణమస్తు పథకానికి దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. వి వాహ దృవపత్రాల జారీలో ఆలస్యం తగదన్నారు. వివాహానికి స్థానిక అధి కారుల వద్ద అనుమతి తీసుకునే సమయంలో పథకం గురించి సంపూర్ణ వివ రాలు అందించేలా చూడాలన్నారు. భార్యా భర్తలిద్దరూ పదవ తరగతి ఉత్తీ ర్ణత సాధిస్తేనే పథకం వర్తిస్తుందన్నారు. వికలాంగులకు, వితంతు మహిళల వివాహానికి, సంక్షేమ శాఖ వద్ద నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సైతం పథకం వర్తించే విషయాలను విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డి ఏపిడి నరసింహారెడ్డి, ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడి కేశవనాయుడు, జడ్పి సీఈఓ భాస్కర్ ెండ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి , ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ఈ ఎహసాన్ బాషా, విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

## నింబగల్లు జెడ్పీ హైస్కూల్‌లో కీచక ఉపాధ్యాయుడు..!
### - విద్యార్థినులపట్ల అసభ్య ప్రవర్తన, వెకిలి చేష్టలతో వేధింపులు - తల్లిదండ్రుల పిర్యాదుతో పోలీసులు మందలించినా మారని వక్రబుద్ధి - దేహశుద్ధికి యత్నం, పాఠశాలవద్ద తల్లిదండ్రులు, విద్యార్థినుల ఆందోళన -హెచ్ఎం విజయలక్ష్మి పిర్యాదుతో స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు వెంకటేశులు వేధింపులతో విసిగి వేసారిపోయిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాలవద్ద ఆందోళనకు దిగారు. ఉదయం పాఠశాల తెరవగానే పదుల సంఖ్యలో అక్కడికి వచ్చిన విద్యార్థినుల తల్లింద్రుడులు బాధిత విద్యార్థినులతో కలిసి ఆందోళనకు దిగి కీచక ఉపాధ్యాయుడిని దేహశుద్ధి చేయడానికి యత్నించగా పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి పిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు అతన్ని ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే...దాదాపు ఐదు పదుల వయసుగల వెంకటేశులు దాదాపు మూడేళ్లుగా నింబగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విద్యా బుద్ధులు నేర్పి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన గురుతర బాధ్యత కల్గిన అతని ప్రవర్తన ఆది నుంచి అభ్యంతర కరంగానే ఉన్నట్లు సమాచారం. 6 నుండి 10వ తరగతి చదువుకునే విద్యార్థినులను దగ్గరకు రమ్మని చేతి గాజులు పగులగొట్టి జేబులో పెట్టుకోవడం, కొట్టడం, తరగతి గదుల్లో వారి బట్టల్లో చేతులు పెట్టి నిమరుతూ వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, వెకిలి చేష్టలతో వేదిస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇదివరకే ఈ విష యాన్ని తల్లిదండ్రులు సచివాలయ మహిళా పోలీస్ ద్వారా ఉరవకొండ పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా అతన్ని స్టేషన్‌కు రప్పించి పోలీసు అధికారులు సత్ప్రవర్తనతో ఉండాలని కౌన్సి లింగ్ ఇచ్చి పంపినట్లు సమాచారం. అయితే అతనిలో ఎలాంటి మార్పులు రాకపోగా విద్యార్థినుల పట్ల మళ్లీ వెకిలి చేష్టలను కొనసాగించడంతో విద్యా ర్థినులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ క్రమంలోనే రెండు రోజులుగా ఉపాధ్యాయుడి రాకకోసం ఎదురు చూస్తున్నారు. శుక్రవారం ఉదయం పదుల సంఖ్యలో వచ్చిన విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలలోవున్న కీచక ఉపాధ్యాయుడు వెంకటేశులును దేహశుద్ధి చేయడానికి యత్నించగా హెచ్ఎం విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు పరిస్థితి చేయి దాటిపోకుండా వెంకట ేశులును స్టాఫ్ రూమ్‌లో ఉంచి గదికి తాళాలు వేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకొని కీచక ఉపాధ్యా యుడు వెంకటేశులును ఉరవ కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఉపాధ్యాయుడిపై రాతమూలకంగా పిర్యాదు చేశారు.

**ఇలాంటి నీచ ఉపాధ్యాయుడు మాకొద్దు :** విద్యార్థినులను కన్న బిడ్డలా కాచుకొని కాపాడుకొంటూ రావాల్సి గురుతర బాధ్యత కల్గిన ఉపాధ్యాయుడే తన వక్రబుద్ధి ప్రదర్శిస్తూ విద్యార్థినులను వేదించడం దారుణమని అతనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, బాధిత విద్యార్థినులు డిమాండ్ చేశారు. కూలీనాలీ చేసుకొంటూ తమ పిల్లలను చదివిస్తున్నామని పాఠశాలలో ఇలాంటి ఉపాధ్యాయుడిని కొనసాగిస్తే చదువును మాన్పించడంతప్ప మరో దారి లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు.



వెంకటేశులు పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు



పాఠశాలవద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు

## పేద ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి జగన్ ఉన్నారు - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, డిసెంబర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ముండ్లవారిపల్లి, చిన్నపల్లి, కోటపల్లి, మబ్బువారిపల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డిని గ్రామ ప్రజలు పూలమాలల తో, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో గల సమస్యలు తెలుసుకొని అక్కడే ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఎన్ని అవమానాలకు గురయ్యారో అందరికి విధితమే, 2014 ఎన్నికలముందు తాను గెలుపొందిన స్థానాలను కూడా టిడిపి నాయకులు చంద్రబాబు నాయు డు మభ్యపెట్టి తన పార్టీలో చేర్చుకున్నా రన్నారు. వీటన్నింటిని ప్రజ లు గమనించి 2019 ఎన్నికలలో 175 స్థానాలను గాను 151 స్థానాలు గెలుపొ ందే విధంగా ఆశీర్వదించారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధం గా జగన్‌మోహన్‌రెడ్డి పాలన మూడున్నర సంవత్స ర కాలవ్యవధిలోనే 98. 55 శాతం హామీలను ప్రజల చెంతకు చేర్చి ప్రజల మన్నలను పొందారన్నారు. ఇదేవిధంగా జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికలలో 175 స్థానాల కు 175 స్థానాలు గెలిపించి వారికి కానుకగా ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అంతేకాకుండా కోటపల్లి హైస్కూల్‌లో ఎనిమిదవ తరగతి 17 విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మదు సూద ్న్‌రెడ్డి, తహసిల్దార్ మధునా యక్, ఎస్ఎండి ఇస్మాయిల్, కొక్కంటి శ్రీనివాసులు నా యుడు, ఎంపిడిఓ నరసింహులు, యు ఆర్‌డి ఆనంద య్య, వ్యవసాయాధికారి శ్రీహరినాయక్, ఆరోగ్య అధికారి వెంకటరమణ, వెలుగు ఏపి యం వెంకటనారాయణ, వైఎస్ ఎంపిపిలు శ్రీనివాసులు, ముం డ్లవా రిపల్లి సర్పంచ్‌లు రామచంద్రారెడ్డి, కోటపల్లి సర్పంచ్ మునేనాయక్, నాగేంద్రబాబు, ఎంపిటిసిలు వెంకటసుబ్బమ్మ, హేమశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఈశ్వరప్ప, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామద ేశాయ్, రెడ్డిపూల సీన, ఉమా మ హేశ్వ ర్‌రెడ్డి, కొండ మల్ ్లకార్జున, కొండ సుదకార్, గౌస్‌పీర్, చంద్రమౌళి, అమూల్యనాథ్‌రెడ్డి, చిదానందరెడ్డి, శ్రీకంటరెడ్డి, సర్పంచ్ చిన్నపరెడ్డి, దిగువ తొట్లిపల్లి సర్పంచ్ సురేష్‌కు మార్‌రెడ్డి, ఇటుకల వెంకటరమణ, రామ్మో హన్ ొండ్డి, సిద్దారెడ్డి, నీలకంఠరెడ్డి, మైనార్టీ నాయకులు బాబాఫక్రుద్దీన్, మహేష్‌రెడ్డి, శ్రీరాములు, తాహీర్, రహంతుల్లా, గణేష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తిమ్మయ్య, చంద్రప ్ప, వెంకటేష్, పవన్‌కుమార్‌గౌడ్, నక్కల శివకు మార్, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

## రోడ్డు ప్రమాదంలో మృతురాలికి 5 లక్షలు ఇవ్వాలి
### - గాయపడ్డ కూలీలకు 2 లక్షలు ఇవ్వాలి - గాయపడ్డ వారి వైద్య ఖర్చులు మేమే భరిస్తాం
### - న్యామద్దల ప్రమాద బాధితులను పరామర్శించిన సునీత

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లి వస్తుండగా గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడ్డ కుటుంబాల వారి ని ప్రభుత్వం ఆదుకో వాలని మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్ చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామానికి చెందిన 16 మంది మహిళా కూలీలు ఉదయం ఆటోలో కూలీ పనుల కోసం ఒంటికొండ గ్రామానికి వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. ఆటో చెన్నేకొత్తపల్లి సమీ పంలోకి, పొలిమేర, పెద్దమ్మ గుడి, సమీపానా రాగానే వెనుక నుంచి ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని మాజీ మంత్రి పరిటాల సునీత ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. బాధితులంతా కూలీ పనులు చేసు కుని బ్రతికే వారని, అలాంటి వారు ఇలా గాయపడటం చాలా బాధాక రమన్నారు. ప్రభుత్వం కేం ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందించి చేతులు దులుపుకోవద్దన్నారు. బాధజతులకయ్యే వైద్య ఖర్చులు తామేభరిస్తామని సునీత అన్నారు. ప్రమాదంలో మృతురాలి కుటుంబానికి 5 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశ్వారు. అలాగే బెంగుళూరులో చికిత్స పొందుతున్న మహిళకు కూడా 5 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం గాయపడ్డ వారు కోలు కునేందుకు కనీసం 6 నెలలైనా పడుతుందని, అప్పటి వరకు వారికి సాయంగా 2 లక్షలు ఇవ్వాలన్నారు. వారి కుటుంబాలు కోలుకునే వరకు తాము సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.







బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## విన్సెంట్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే ఆందోళన
### - జనవరి 5వ తేదిన కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తాం - కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులు వస్తే వైసీపీ టెండర్లు కూడా పిలవలేదు - సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి డాక్టర్లు కూడా లేరు..।- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

సమాజ సేవకులు విన్సె ంట్ ఫెర్రర్ విగ్రహాన్ని కలెక్టర్ కార్యాలయం ఎదుట జనవరి రెండో తేదిలోగా ఏర్పాటు చేయకపోతే 5వ తేదిన ప్రజా సంఘాలు గిరిజన సంఘాలు దళిత సంఘాలు సమాజ హితం కోరే ప్రజల ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. విన్సె ంట్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత నెలలో కలెక్టర్‌ను కలవడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు విగ్రహాన్ని గురించి పట్టించుక ోలేదన్నారు. విగ్రహాన్ని పెట్టడానికి ఎన్నో నిబంధనలు విధిస్తున్నారన్నారు. విన్సె ంట్ ఫెర్రర్ జిల్లాలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. హైవే రోడ్డు వేస్తున్నామనిచెప్పి విగ్రహాలను తొలగించడం జరిగిందన్నారు. సమాజ సేవ మానవ్వతంఒ మంచి మనస్సు వ్యక్తి, ప్రజల ఆదర అభిమానాలు పొందిన వ్యక్తి విన్సె ంట్ ఫెర్రర్ అన్నారు. అనంతపురం నగరంలో వేసి నాలుగు లైన్ల జాతీయ రహదారి వం కర టింకగా ఉంటుందన్నారు. అనంత పురం నగరంలో 160 కోట్లతో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మిస్తే ఆ ఆసు పత్రిలో ఎటువంటి సౌకర్యాలు గాని, డాక్టర్లు కానీ లేరన్నారు. బెంగు ళూరు హైదరాబాద్ ఆసుపత్రులకు ధృటుగా నిర్మించాలని అనుకుని నిర్మిస్తే ప్రస్తుతం సాధారణ ఆసుపత్రిగా వాడుకుంటు న్నారన్నారు. క్యాన్స ర్ గుండె నొప్పి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స లు చేయాల్సి ంది పోయి సాధారణ ఆసు పత్రిగా వినియోగించడం ఎంత వరకు సమంజసం అన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫల మైందని పేర్కొ న్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయం లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

## పోలీసు సమస్యలపై గ్రీవెన్స్

అనంతపురం న్యూ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యలపై సిబ్బంది 12 వినతులు అందజేశారు. ముఖాముఖిగా వినిన జిల్లా ఎస్పీ చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, జిల్లా పోలీ సు కార్యాలయం పరిపాలన అధి కారి శంకర్, జిల్లా పోలీసు అధి కారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధా కర్‌రెడ్డి, తేజ్‌పాల్, ఎస్పీ సిసి ఆంజినేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి